ఆయుధాలపై అవగాహన కలిగి ఉండాలి

ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

ఫైరింగ్ చేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

తలమడుగు, సెప్టెంబర్ 25: ప్రతి ఆయుధంపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ పోలీస్ కానిస్టేబుళ్లకు ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. బుధవారం తలమడుగు మండలం సుంకిడిలోని ఫైరింగ్ రేంజ్‌లో శిక్ష ణ కానిస్టేబుళ్లకు ఫైరింగ్‌లో ఉన్న మెలకువ లు, ఫైరింగ్ చేయు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకున్నప్పుడు, అల్లరి మూకలపై, వివిధ సందర్భాల్లో పోలీసు సిబ్బంది చేయు విధు లు, టియర్ గ్యాస్, స్టన్ గ్రానైట్, వజ్రా వాహనంలో గ్యాస్ గ్రానైట్ ప్రయోగం లాంటి అం శాలను శిక్షణ కానిస్టేబుళ్లకు వివరించారు. అదేవిధంగా ఫైరింగ్ చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు విధివిధానాలపై సిబ్బందికి తెలిపారు. ఫైరింగ్ పొజిషన్స్, శత్రువులపై దా డి చేయు విధానాలు వివరించారు. కానిస్టేబుల్‌కు శిక్ష ణలో పూర్తి అవగాహన కల్పించినప్పుడు రేపటి సమాజంలో వీరు ఎలాంటి సం దేహాలు, నిర్భయంగా లేకుండా విధులను ని ర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో అద నపు ఎస్పీ ఆపరేషన్ బి.సురేందర్ రావ్, డీఎ స్పీలు ఎల్.జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, పోలీసు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమణల తొలిగింపు

రిమ్స్ ఎదుట అక్రమణలను తొలగిస్తున్న జేసీబీ

ఎదులాపురం, సెప్టెంబర్ 25 : కోల్‌కతా ఘటన నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు రిమ్స్ ఎదుట గల అక్రమణలను తొలి గిస్తున్నామని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. బుధవారం రిమ్స్ పరిసరాల్లో ఉన్న దు కాణాలను మున్సిపల్, పోలీసుశాఖ అధికారులతో కలిసి తొలిగించారు. దుకాణా దారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వ డంతో వారు స్వచ్ఛందంగా తీశారు. ఇబ్బం దులు కాకుండా టూ టౌన్ సీఐ కరుణాకర్ రావు పో లీసులను మోహరించారు. మున్సి పల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అధికారులతో పాటు దుకాణాల యాజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. రాత్రి విధులు నిర్వహించే పీజీ విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నట్లు రాతపూర్వకంగా ఇచ్చా రన్నారు. అంబులెన్స్‌లు కూడా రావడానికి కష్టంగా మారిందని, భ ద్రతా విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని తొలిగించామని పేర్కొన్నారు.

రిమ్స్‌లో ఎంబీబీఎస్ అడ్మిషన్లు

సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న రిమ్స్ సిబ్బంది

ఎదులాపురం, సెప్టెంబర్ 25 : ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశా లలో బుధవారం ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు నిర్వహించారు. మొదటి సంవ త్సరం ఎంబీబీఎస్ ప్రవేశాల్లో భాగంగా అల్ ఇండియా కోటా కింద కళాశాలలో 15 సీట్లు ఉన్నాయి. మొదటి విడుతలో అడ్మిషన్లు పొందిన ఇద్దరు అభ్య ర్థులు ఉండగా.. రెండో విడుతలో 13 మంది విద్యార్థులను ఆల్ ఇండియా కోటా కింద కేటాయించారు. రిమ్స్ సిబ్బంది విద్యార్థులు సర్టిఫికేట్లు పరిశీలించారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పత్రా లను అందజేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది విద్యార్థులు రిమ్స్‌లో చేరారు. కళా శాలలో చేరడానికి ఈ నెల 27 వరకు సమయం ఉన్నందున మొత్తం విద్యార్థులు చేరుతారని అధికారులు తెలిపారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 25 : అడవులను సంరక్షిస్తేనే వన్యప్రాణులు సురక్షితంగా ఉంటాయని వాటి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎఫ్‌డీ పీటీ కన్జర్వేటర్ ఐఎఫ్ఎస్ ఎస్ శాంతారాం అన్నారు. బుధవారం ఖానాపూర్ డివిజన్ అటవీ కార్యాల యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటవీ సంపద అంతరించిపోకుండా ప్రజలకు అవగాహన కల్పించి అడవులను కాపాడుకోవాలన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంత ప్రదేశాల్లో అగ్ని ప్రమా దాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కలప అక్రమ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్ర మంలో నిర్మల్ డీఎఫ్‌వో నగీనా భాను, ఖానాపూర్ ఎఫ్‌డీవో గౌరిశంకర్, ఖానాపూర్, పెంబి, కడం, ఉడుంపూర్ ఎఫ్ఆర్‌వోలు కిరణ్, రమేశ్‌రావు, గీతా రాణి, అనిత పాల్గొన్నారు.

ఎఫ్‌డీపీటీ కన్జర్వేటర్ ఐఎఫ్ఎస్ శాంతారాంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

సాగుకు ఉపయోగపడేలా భూములను అందిస్తాం

కడెం, సెప్టెంబర్ 25: అటవీ గిరిజన గ్రామాలైన రాంపూర్, మైసంపేట ప్రజలకు పునరావాసం కింది మద్దిపడగ గ్రామ సమీపంలో ఇండ్లను కేటాయించిన విషయం తెలిసిందే. వారికి మూడు ఎకరాల చొప్పున సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమిని సైతం అందిస్తామని అటవీ శాఖ ఎఫ్‌డీపీటీ శాంతారాం అన్నారు. బుధవారం పునరావాస గ్రామాన్ని ఆయన సందర్శించారు. గిరిజన ప్రజలు విన్నవించిన పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 94 కుటుంబాలను పునరావాసం కింది ఇండ్లను కేటాయించగా, ఇండ్లతో పాటు సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమిని సైతం గతంలో ఇస్తామని హామీ ఇచ్చి దానిని చదును చేయించార న్నారు. అయితే గిరిజన ప్రజలకు అటవీ హక్కు పత్రాలు కాక, రెవెన్యూ పట్టాలు ఇవ్వాలనే వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని రెవెన్యూ పట్టాలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే భూములను సిద్ధం చేసి పంపిణీ చేయనున్నట్లు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో గీతా, సిబ్బంది, పాల్గొన్నారు.

‘నమస్తే’కు స్పందన

మురుగు నీరు తొలగింపు

డోప్లాలలో మురుగు నీరు తొలగించిన సిబ్బంది

బేల, సెప్టెంబర్ 25 : బేల మండలం డోప్లాల గ్రామంలో బుధవారం పంచాయతీ సిబ్బంది మురుగు నీరు తొలగించారు. రెండు రోజులుగా కురిసిన వర్షానికి రోడ్డుపై మురుగు నీరు చేరి ఇండ్లలోకి వెళ్లడంతో కాలనీవాసుల సమస్యను బుధవారం ‘నమస్తే తెలంగాణ’లో ప్రచురితమైన పడకేసిన పారిశుద్ధ్యం అనే కథనానికి పంచాయతీ కార్యదర్శి స్పందించి సిబ్బందితో కాలనీ నిలువనున్న చెత్తాచెదారంతో పాటు మురుగు నీరును తొలగించి శుభ్రం చేయించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

సోలంకి రవి (ఫైల్)

బోథ్, సెప్టెంబర్ 25 : చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనోవేదనకు గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్‌లోని 6వ బ్లాక్ చెందిన సోలంకి రవి(31) కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుం బ పోషణ కోసం వివిధ బ్యాంకుల్లో రూ.2 లక్షల 42 వేల వరకు అప్పులు తీసుకున్నాడు. చేసిన అప్పులు ఎలా తీర్చలో తెలియక మనోవేద నకు గురై రవి ఈ నెల 24వ తేదీన సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీ కులు చుట్టు పక్కల గాలిం చారు. బుధవారం ఉదయం బోథ్ శివారులోని లత్కార్ నితిన్ చేనులో ఉరివేసుకుని కని పించాడు. గమనించిన స్థాని కులు కుటుంబీకులు, పోలీసులకు సమా చారం అందించారు. పోలీసులు అక్కడి చేరు కొని శవ పంచనామా నిర్వహించి మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చు రికి తరలించారు. తల్లి సోలంకి జీజాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి

ఉట్నూర్, సెప్టెంబర్ 25: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకున్నప్పుడే విజయం సాధించగలుగుతారని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన డిగ్రీ ఫేర్‌వెల్ పార్టీలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సరస్వతీ పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో మంచి స్థానాలలో ఉండాలంటే ఇప్పుడు కష్టపడి చదవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గోండి, దేశభక్తి పాటలపై విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, కోఆర్డినేటర్ నర్సింగ్‌రావు, లైబ్రేరియన్ చంద్రశేఖర్, పీడీ అనిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసుకున్న యువతి మృతి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 25: ఉట్నూర్ మండలం కన్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీగూడలో రెండు రోజుల క్రితం తమ ప్రేమను పెద్దలు అంగీకరించరని ప్రేమజంట పంట చేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనలో అదే గ్రామానికి చెందిన ఆత్రం హనుమంత్‌రావు(22) అదేరోజు మృతి చెందాడు. బుధవారం గాదిగూడ మండలం బొద్దిగూడ గ్రామానికి చెందన యువతి పంద్ర దృపతిబాయి(19) రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్ఐ మనోహర్ తెలిపారు. మృతురాలి తల్లి పంద్ర అనసూయబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ఎదులాపురం, సెప్టెంబర్ 25 : ఆదిలాబాద్‌లోని నేతాజీచౌక్‌లో కళాజాత బృందం సభ్యుల బుధవారం ఎయిడ్స్, హెచ్ఐవీ నియంత్రణ గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి రాథోడ్ నరేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో ఎం గజానన్(కుష్ఠు,ఎయిడ్స్), క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ బీ నాగరాజు, పర్యవేక్షణాధికారి అనిల్ కుమార్, రాజశేఖర్, సతీశ్, స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ నర్సింహా, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బోథ్, సెప్టెంబర్ 25 : రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందు తూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగాపూర్‌కు చెందిన కొట్నాక్ కైలాస్ (34) ఈ నెల 21వ తేదీన తన ద్విచక్రవాహనంపై బోథ్‌కు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి వెళ్తున్నాడు. తిరుగు ప్రయాణంలో ధన్నూర్(బీ) గ్రామ శివారులో కైలాస్ అతివేగంగా వచ్చి రోడ్డుపై వె ళ్తున్న బడ్ల బండి బలంగా ఢీ కొట్టాడు. స్పందించిన స్థానికులు హుటా హుటిన క్షతగాత్రుడిని 108లో బోథ్ సర్కార్ దవాఖానకు తరలించా రు. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేం ద్రంలోని రిమ్స్‌కు రెఫర్ చేశారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఈ నెల 24న రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతునికి ఇద్ద రు కొడుకులు, ఒక కూతురు ఉంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

పోషణ చర్చా కార్యక్రమం విజయవంతం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 25 : పోషణ చర్చా కార్యక్రమం విజయ వంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్‌లో కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల నుంచి జిల్లాలో అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశా లలు, ఆశ్రమలు, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం సరఫరా చేపడుతుందో లేదో తనిఖీ చేసేందుకు పోషణ చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయిం చిందన్నారు. మండలాల్లో, మండల ప్రత్యేకాధికారులు, మున్సిపాలి టీలో కమిషనర్, మున్సిపాలిటీ వారి మండల స్థాయి అధికారులు ప్రతి నెల 1వ తేదీలోగా ఒక నెలలో తనిఖీ చేయాలన్నారు. పోషణ్ చర్చా కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు పై సూచ నలు ఖచ్చితంగా పాటించి, నాణ్యతా తనిఖీలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను ఆదే శించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులు ఈ కింది అధికారులను తనిఖీ అధికారులుగా నామినేట్ చేస్తారన్నారు. మండ లస్థాయిలో మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేజర్ (ఏపీఎం ఐకేపీ) డిప్యూటీ తహసీల్దార్ ఉంటారన్నారు. సమా వేశంలో అధికారులు పాల్గొన్నారు.

బాధితునికి ఫోన్ అప్పగిస్తున్న ఔట్‌పోస్ట్ కానిస్టేబుల్, సిబ్బంది

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ఎదులాపురం, సెప్టెంబర్ 25: ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో మొదటి అంతస్తులో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి బుధ వారం శాంతినగర్‌కు చెందిన మోసిన్‌ఖాన్ వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఫోన్ పడిపోయింది. దీంతో అటువైపు వెళ్తున్న ఔట్ పోస్ట్ సిబ్బంది పడి ఉన్న సెల్ ఫోన్‌ను తీసుకున్నారు. సెల్ ఫోన్‌కు వచ్చిన కాల్ ఆధారంగా బాధితుడికి ఫోన్‌ను రిమ్స్ ఔట్‌పోస్ట్ కానిస్టే బుల్ ప్రభాకర్ గౌడ్, సిబ్బంది ఎం వెంకటరెడ్డి అప్పగించారు. దీంతో బాధితుడు పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రైవేటు భవనానికి సర్కారీ సోకులు!

ఫోర్త్ సిటీ.. ‘ఫ్యూచర్’ ట్రేడింగ్!

ప్రత్యేక కథనం - 8

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి
91827 77711

- శంషాబాద్ డబ్ల్యూటీసీ భవనంలో ఏఐ ఫెసిలిటీ సెంటర్
- అసంపూర్తి నిర్మాణంలో తాత్కాలిక కేంద్రం
- ట్రై సిటీల్లో అందుబాటులో సర్కారీ భవనాలు
- కపిల్ గ్రూపుతో ఐటీశాఖ ఒప్పందంపై ఆరోపణలు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్.. ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఏఐ సిటీ నిర్మాణ కార్య కలాపాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న సెంటర్. అంటే తాత్కాలిక కేంద్రమన్న మాట. ప్రభుత్వ పరంగా టీ-హబ్, టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ.. ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల చదరపు అడుగుల్లో విశాలమైన , అద్భుతమైన భవనాలు అందుబాటులో ఉండగా అసంపూర్తి అద్దె భవనంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పుడు పూర్తవుతుందో తెలియని ఈ భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి రానున్న రోజుల్లో ఎంతో ప్రాధాన్యం ఉండనుందని కేసీఆర్ ప్రభుత్వం ఆదిలోనే గుర్తించింది. అందుకే హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024 నిర్వహించేందుకు గతంలోనే చొరవ తీసుకుంది. కొన్నిరోజుల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏఐ ప్రాధాన్యత దృష్ట్యా ‘ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024’ను నిర్వహించింది. ఈ క్రమంలోనే ఏఐ సిటీని ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, సిటీ నిర్మాణం పూర్తయ్యే వరకు కార్యకలాపాలు, పురోగతి, ఇతరత్రా వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు ఒక కేంద్రం కావాలి. అదే ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్. దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సమ్మిట్ వేదికగానే రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. కాకపోతే ఆ కేంద్రాన్ని శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రం (వరల్డ్ ట్రేడ్ సెంటర్)లోని రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇదే అందరినీ విస్మయానికి గురి చేసింది.

ఇంతకీ ఏమిటీ డబ్ల్యూటీసీ?

దేశంలోనే అతిపెద్ద వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామంటూ జూన్ 2022 నగరానికి చెందిన కపిల్ గ్రూపు ఆర్భాటంగా ప్రకటించింది. శంషాబాద్ విమానాశ్రయం తూర్పు ముఖం దగ్గర శ్రీశైలం హైవేను అనుకొని 50-60 ఎకరాల్లో 12 అంతస్తులతో కూడిన భవనాన్ని నిర్మిస్తామని చెప్పింది. ఇందుకోసం సుమారు రూ.4 వేల కోట్లను పెట్టుబడిగా పెడుతున్నట్టు ప్రకటించింది. కారణాలు ఏవైనా ఆ ప్రాజెక్టు ఇప్పటివరకు పూర్తి కాలేదు. కేవలం గ్రౌండ్ ఫ్లోర్ సహా మూడు అంతస్తులతో కూడిన రెండు టవర్ల నిర్మాణం మాత్రమే ఇప్పటికీ పురోగతిలో ఉంది. అంటే మూడేండ్ల కిందట మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రస్తుతం వేగంగా పనులు కొనసాగించినా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టే అవకాశం ఉంది. ఇలాంటి అసంపూర్తి భవనాల్లో ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

ఒప్పందంలోని షరతులేమిటో?

శంషాబాద్ విమానాశ్రయం తూర్పు వైపు నిర్మిస్తున్న డబ్ల్యూటీసీ శంషాబాద్ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తవుతుందని కంపెనీ చెప్పున్నది. అలాంటప్పుడు ఏడాది తర్వాత పూర్తయ్యే భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. ఆ మేరకు ఒప్పందం కూడా పూర్తయినట్టు తెలుస్తున్నది. అయితే, ఆ ఒప్పందంలో ఏముందనేది మాత్రం బయటికి రావడం లేదు. ఏడాదికి గాని పూర్తికాని భవనంలో తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేయాలనుకోవడం ఒక ఎత్తయితే, ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం తరపున సదరు గ్రూపునకు ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు ఏమిటన్నవి తెలియరాలేదు. భవనం పూర్తయ్యాక సెంటర్ ఏర్పాటు చేస్తారా? లేదంటే భవనం పూర్తికి ప్రభుత్వ పరంగా ఆర్థికంగా చేయూత అందిస్తారా? అసలు ఆ భవనాన్ని ఎంచుకోవడానికి కారణం ఏమిటి? ఇలా అనేక సందేహాలు అందరి మెదళ్లను తొలుస్తున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

టీ హబ్ కేంద్రంగా 60కి పైగా ఏఐ స్టార్టప్‌లు

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-హబ్ అంతర్జాతీయస్థాయిలో టెక్నాలజీ స్టార్టప్‌లకు కేంద్రంగా మారింది. ఐటీ కారిడార్‌లో అత్యంత విశాలమైన ప్రాంగణంలో ఉన్న టీ-హబ్‌లో రక రకాల టెక్నాలజీ స్టార్టప్‌లు ఉన్నాయి. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కి సంబంధించిన టెక్నాలజీ స్టార్టప్‌లే 60కి పైగా ఉన్నాయి. ఇక్కడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏఐ స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రత్యేకంగా వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. స్టార్టప్‌లకు, ఐటీ కంపెనీలకు ఎంతో అనుకూలంగా ఉండే ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఐటీ శాఖకే చెందిన భవనం కావడంతో పైసా ఖర్చు లేకుండా ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటవుతుంది. టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో అనేక భవనాలు ఉన్నాయి. సర్కారు మనసు పెడితే రెండు లక్షల చదరపు అడుగులు సులువైన ప్రక్రియ. కానీ వీటిని కాదని ప్రైవేటు సంస్థకు చెందిన భవనంలోనే ఏర్పాటు చేయడం వెనక మర్మమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏఐ సిటీ 200 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ప్రస్తుతం నిర్మాణ రంగంలోని పరిజ్ఞానం, వనరుల దృష్ట్యా రెండు లక్షల చదరపు అడుగుల్లో ఒక భవనాన్ని నిర్మించడమనేది అత్యంత సులువైన ప్రక్రియ. ఈ క్రమంలో అక్కడే ఒక తాత్కాలిక భవనాన్ని నిర్మించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఏఐ సిటీ పూర్తయిన తర్వాత ఈ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసిన భవనాన్ని కూడా వినియోగించుకోవచ్చు. అయినప్పటికీ అసంపూర్తి, ప్రైవేటు భవనాన్ని ఎంచుకోవడం వెనక అసలు ఉద్దేశం వేరే ఉందన్న చర్చ జరుగుతున్నది.

పీఆర్సీ అమలు చేయండి

- ‘ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు’లను రెగ్యులర్ చేయాలి
- టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ విజ్ఞప్తి

వేములవాడ, సెప్టెంబర్ 25: దేవాదాయశాఖ ఉద్యోగులకు ఇప్పటికే నాలుగు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం మూడింటిని ఈ పండుగలోగా విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 261 జీవోను సవరించి ఉద్యోగులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి న్యాయం చేయాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హోటల్ ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. దేవాదాయ శాఖలో 1975 నాటి క్యాడర్ స్ట్రెంత్‌నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఐదేండ్లకోసారి క్యాడర్ స్ట్రెంత్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. 317 జీవో తీసుకొచ్చి జోనల్ వ్యవస్థలో బదిలీచేసి ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు.

రైతులకు కంగన క్షమాపణ

రైతు చట్టాలపై వ్యాఖ్యలు వెనక్కి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: తన దురుసు వ్యాఖ్యలతో నోరు పారేసుకున్న నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ రైతులకు క్షమాపణ చెప్పారు. 2021లో కేంద్రం రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలంటూ ఆమె ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వివాదాస్పద రైతు చట్టాలపై తాను చేసిన వ్యాఖ్యలు చాలామందిని అసంతృప్తి, బాధకు గురి చేశాయని, దీనికి తనను క్షమించాలని ఆమె కోరారు. ‘కొద్ది రోజుల క్రితం రైతు చట్టాలపై మీడియా నన్ను కొన్ని ప్రశ్నలు వేసింది. గతంలో రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలని నేను ప్రధాని మోదీని కోరుతానని చెప్పా. అయితే నేను చేసిన ఈ ప్రకటన చాలామందిని బాధించింది. నా ప్రకటన వెనక్కి తీసుకుంటూ క్షమాపణలు చెబుతున్నా. నేనొక బీజేపీ కార్యకర్తను. నేను చేసే ప్రకటనలు పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి తప్ప, వ్యక్తిగతంగా ఉండకూడదు’ అని ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కాగా, కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని, వాటికి పార్టీతో సంబంధం లేదని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అంతకుముందు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

స్క్వేల్ ఫార్మేషన్‌తోనే కూలిన చెట్లు

- పునరుద్ధరణ జరగాలంటే వందేండ్లు
- నిర్ధారణకు వచ్చిన అటవీ శాస్త్రవేత్తలు
- విపత్తును పసికట్టిన వన్యప్రాణులు

ములుగు, సెప్టెంబర్ 25 (నమస్తేతెలంగాణ): బంగాళాఖాతంతోపాటు అరేబియా సముద్రంలో గత నెల 31న ఏర్పడిన తుఫాన్‌ల కారణంగా గంటకు 125 కిలోమీటర్ల వేగంతో వీచిన భారీ గాలుల ఒత్తిడితో ఏర్పడిన స్క్వేల్ ఫ